క్లుప్తంగా

నేడు జగనన్న కాలనీ ప్రారంభం

వేటపాలెం: మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం లే అవుట్‌లో నూతనంగా నిర్మించిన జగనన్న మోడల్ కాలనీని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రతినిధులు బుధవారం తెలిపారు. ఎంపీ నందిగం సురేష్, రాజ్యసభ సభ్యుడు, జిల్లా పార్టీ అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, ఎమ్మెల్సీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, కలెక్టర్ రంజిత్ బాషా, చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్, గృహనిర్మాణ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొంటారన్నారు.

16న మండల సర్వసభ్య సమావేశం

ఇంకొల్లు (చినగంజాం): మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 16వ తేదీ ఎంపీపీ బండారు అనూష అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎంఎస్ రాజ్యలక్ష్మి ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

చినగంజాం: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) 2023–24 విద్యాసంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్ అడ్మిషన్ కోసం ఈ నెల 16న ఎటువంటి జరిమానా లేకుండా చేర్చుకునేందుకు వీలవుతుందని చినగంజాం జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం డి. రత్నకుమారి, కో ఆర్డినేటర్ ఎస్. నరసింహా రావు తెలిపారు. వివరాలకు 9908164379 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి



పాఠశాలలో బాలికలతో వైద్యాధికారి, ఉపాధ్యాయ సిబ్బంది

చినగంజాం: బాలికలు తమ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల జాగ్రత్త వహించాలని సంతరావూరు వైద్యాధికారి డాక్టర్ కె. కీర్తి సరోజ్ అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎంపీ యూపీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోషకాహారం, ఆరోగ్యవిద్య, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి తెలియజేశారు.

తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం



ఆకుకూర మొక్కలు నాటుతున్న మహిళలు

వేటపాలెం: మహిళలు ఇంటి పెరటిలో తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయం వచ్చే రకరకాలు ఆకు జాతి మొక్కలు సాగు చేసుకోవాలని ఏఓ ఐ. కాశీవిశ్వ నాథ్ సూచించారు. పందిళ్లపల్లిలో తక్కువ స్థలంలో తొమ్మిది రకాల కూర జాతి, ఆకుకూరలు మిరపంటలను బోర్డర్ క్రాప్ ద్వారా సాగు చేసుకునే విధానంపై బుధవారం అవగాహన కల్పించారు.

గ్రామాల్లో వలసలు నిర్మూలించాలి



సూచనలందిస్తున్న జిల్లా పీడీ శంకర్‌నాయక్

చీరాల టౌన్: ఉపాధి హామీ పథకం ద్వారా అందరికీ ఉపాధి కల్పించాలని బాపట్ల జిల్లా డ్వామా పీడీ వై.శంకర్‌నాయక్ సూచించారు. అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని చీరాల ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించారు. బడ్జెట్ కేటాయింపులు అధికంగా ఉన్నాయని, వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని లక్ష్యానికి అనుగుణంగా పనులు పూర్తి చేయాలన్నారు. సాంకేతికంగా వచ్చిన ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లేబర్ బడ్జెట్ వినియోగం, కూలీలకు వసతుల కల్పనలో ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో డీవీవో శోభన్‌బాబు, అంబుడ్స్‌మెన్ రత్తయ్య, ఏపీడీలు సువార్త, రాజేష్, ఎంపీడీవో నేతాజీ, శిరీష, ఏపీవో దాసు ఉన్నారు.

సమష్టి కృషితో ఆర్టీసీకి ఆదాయం

చీరాల అర్బన్: ఉద్యోగుల సమష్టి కృషితోనే ఆర్టీసీకి ఆదాయం సమకూరుతోందని డిపో మేనేజర్ జె.శ్యామల అన్నారు. బుధవారం చీరాల ఆర్టీసీ డిపోలో గత నెలలో అధికంగా ఆదాయం తెచ్చిన ఉద్యోగులకు బహుమతులు అందించారు. వీరిలో టి.ఎం.మోహన్ (కండక్టర్), పీఎస్ రావు (కండక్టర్), వీఎంఎస్ రావు (డ్రైవర్)లకు బహుమతులను అందించారు. మెళకువలు పాటించి ఆయిల్ పొదుపు చేయడం వలన కూడా ఆదాయం తీసుకురావచ్చన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్యానికి రక్ష

మేదరమెట్ల: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఇంటి వద్దకే ఆరోగ్యం అందుతుందని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలోని మేదరమెట్లలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. డాక్టర్లు ఎన్‌వీ సుబ్బారావు, అనీష్, రాజేష్, పృధ్వీ రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఎంపీడీవో సురేష్ బాబు, సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, వైస్ ఎంపీపీ గోనుగుంట్ల నరేష్‌బాబు, జజ్జర ఆనందరావు, ఈవో శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జె.పంగులూరు: నియోజక వర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి అందరికీ ఆరోగ్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలోని ముఖ్య ఉద్దేశం అని బాచిన కృష్ణ చైతన్య అన్నారు. జనకవరంలో బుధవారం శిబిరాన్ని ప్రారంభించారు. సర్పంచ్ తల్లపనేని వీరమ్మ, ఎంపీటీసీ గుర్రం కల్యాణి, రాయిణి వెంకటసుబ్బారావు, ఎంపీడీఓ రామాంజినేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు అజిల్, రామారావు పాల్గొన్నారు.



జనకవరంలో ఆరోగ్య సురక్ష కార్డు పంపిణీ చేస్తున్న కృష్ణచైతన్య



మేదరమెట్లలో రోగులకు కేస్ షీట్‌లను అందిస్తున్న చైతన్య



కుంకలమర్రులో పరీక్షలు చేస్తున్న డాక్టర్, పరిశీలిస్తున్న అధికారులు

అద్దంకి: ఆరోగ్యాంధ్ర ప్రదేశే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్షకార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బాచిన కృష్ణ చైతన్య అన్నారు. బుధవారం వెంకటాపురంలోని శిబిరంలో మాట్లాడారు.

కుంకలమర్రు (కారంచేడు): మండల ప్రత్యేక అధికారి కేవీ కుంకలమర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిబిరాన్ని పరిశీలించారు. డాక్టర్ కె. జెస్సీరాణి, డాక్టర్ సురేష్‌బాబు, డాక్టర్ శాంతి వైష్ణవి, డాక్టర్ భావన్నారాయణ, డాక్టర్ సాయికృష్ణ, ఎంపీడీఓ డి. విజయలక్ష్మి, అధికారులు, సర్పంచ్ ఈదర సౌందర్య, ఎంపీటీసీ రత్నకుమారి, జువ్వా శివరామప్రసాద్ పాల్గొన్నారు.

చినగంజాం: మండలంలోని పెదగంజాం–1లో బుధవారం 427 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ స్వరూపరాణి తెలిపారు. సర్పంచ్ నక్కల కృష్ణ, ఎంపీటీసీ సభ్యులు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

■ **ప్రజలందరికీ మేలు..**

చీరాల, వేటపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్షణ ఇస్తుందని చీరాల వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. వేటపాలెం మండలం రామన్నపేట–2, చీరాల రూరల్ మండలం బోయినవారిపాలెం, ఈపురుపాలెం–4 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలు బుధవారం నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలించారు.



ఓపీ విభాగాన్ని పరిశీలిస్తున్న కరణం వెంకటేష్

■ **పేదలకు భరోసా**

జగనన్న ఆరోగ్య సురక్ష ఆరోగ్యానికి భరోసా కల్పిస్తుందని, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీత పేర్కొన్నారు. రామన్నపేట–2 సచివాలయంలో నిర్వహించిన వైద్యశిబిరాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా తీర్చితిద్దడమే లక్ష్యమని తెలిపారు. అనంతరం అంగన్‌వాడీ స్టాల్ పరిశీలించారు. చీరాల, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, బొడ్డు సుబ్బారావు, చీరాల, వేటపాలెం ఆర్‌బీకే చైర్మన్‌లు కె. రమణా రెడ్డి, పల్లపోలు శ్రీనివాసరావు, బోయిన కేశవులు, జేసీఎస్ ఇన్‌చార్జిలు బుర్ల సాంబశివరావు, లేళ్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బండారు శివపార్వతి, బిట్ర శ్రీనివాసరావు, యర్రాకులు బాపిరాజు, వేటపాలెం, చీరాల ఎంపీడీఓలు కె. నేతాజీ, రూతమ్మ, సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, బట్టా అనంతలక్ష్మి, బట్ట లీలాప్రసాద్, అందే కృష్ణ, ఆవుల అశోక్, ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.



బీపీ పరీక్షలు చేయించు కుంటున్న ఎమ్మెల్సీ పోతుల సునీత

పర్చూరు (కారంచేడు): మండలంలోని నాగులపాలెంలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 511 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ ప్రద్యుమ్నకుమార్ అన్నారు. వైద్యులతో పాటు సర్పంచ్ దాసి సుధారాణి, ఎంఈఓ వెంకట్రామయ్య, ఎంపీటీసీ సభ్యులు మెరుగుల సరోజిని, కొల్లా సుభాష్ పాల్గొన్నారు.

మార్టూరు: మండలంలోని చిమ్మిరిబండలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో 450 మందికి వైద్య పరీక్షలు చేసినట్లు ఎంపీడీఓ జి. నితిన్ తెలిపారు. గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ దివ్య లహరి వైద్య బృందం వీరిలో ఐదుగురిని రిఫర్ చేశారు. ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, శ్రావణ్, సంధ్యారాణి పాల్గొన్నారు.

బల్లికురవ: బాపట్ల జిల్లా రైతు అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య బల్లికురవలో పర్యవేక్షించారు. వీరిలో 11 మందికి ఆరోగ్య నెట్ వర్క్ వైద్యశాలలకు రిఫర్ చేశారు. ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, ఎంఈవో కె. రమేష్‌బాబు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



పెదగంజాం క్యాంపులో వైద్యులు, అధికారులు, సిబ్బంది



నాగులపాలెంలో హాజరైన వైద్య సిబ్బంది, అధికారులు



చిమ్మిరిబండలో వైద్య పరీక్షలకు వచ్చిన గ్రామస్తులు



బల్లికురవలో కిట్ పంపిణీ చేస్తున్న పేరయ్య, అధికారులు

తీరప్రాంతంలో భద్రత కట్టుదిట్టం

చీరాల టౌన్: సముద్ర మార్గం నుంచి ఉగ్రవాదులు, మిలిటెంట్లు జనారణ్యంలోకి రాకుండా ఉండేందుకు తీర ప్రాంత భద్రతను కట్టుదిట్టంగా చేస్తున్నామని మెరైన్ ఎస్సై పసుపులేటి సుబ్బారావు తెలిపారు. ఎస్పీ వకుల్‌జిందాల్ ఆదేశాల మేరకు సోమవారం నుంచి మంగళవారం వరకు 48 గంటల పాటు వాడరేవు, రామాపురం, కఠారిపాలెం, దానవాయిపేట, విజయలక్ష్మీపురం తదితర తీర ప్రాంత గ్రామాల్లో మెరైన్, సివిల్ పోలీసులు సాగర్ కవచ్ కార్యక్రమాన్ని చేపట్టారు. తీరప్రాంతం నుంచి అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పదంగా ఉన్న వస్తువులు, పరికరాలు, ఇతర రాష్ట్రాలకు చెందిన పడవలు, వ్యక్తులు రాకుండా పోలీసులు పహారా కాశారు. ఆయన మాట్లాడుతూ తీరప్రాంత భద్రతను కట్టుదిట్టంగా చేస్తున్నామన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నా, అనుమానాస్పద వస్తువులు కనిపించినా వెంటనే 100 కి లేదా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మెరైన్, సివిల్ పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



బైనాక్యులర్స్‌తో తీరప్రాంతంలో పరిశీలిస్తున్న మెరైన్ ఎస్సై సుబ్బారావు, పోలీసులు



వాడరేవులో లైట్ హౌస్‌లో పహారా కాస్తున్న పోలీసులు

వేటపాలెంలో విజిలెన్స్ తనిఖీలు

వేటపాలెం: విద్యుత్ విజిలెన్స్, ఆపరేషన్ విభాగాల అధ్వర్యంలో వేటపాలెంలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు నిర్వహించినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ వి. శ్రీనివాసరావు, ఆపరేషన్ ఎగ్జికూటివ్ ఇంజినీర్ కె. జాన్ థామస్ తెలిపారు. బుధవారం దేశాయిపేట సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వినియోగదారులు వారి పరిధిలో ఉండే విద్యుత్ మీటర్లకు తప్పనిసరిగా సీలు ఉండేవిధంగా చూసుకోవాలని తెలిపారు. ఆపరేషన్ డీఈఈ జె. శ్రీనివాసులు, డీఈఈ టి. శ్రీనివాసరావు, డీఈఈ ఎస్ రమేష్‌బాబు, డీపీఈఏఈ డి. కోటేశ్వర రావు, చీరాల డివిజన్ ఏఈఈలు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ విజిలెన్స్ అధికారులు

చిల్లచెట్లను తొలగించిన దాతలు

ఇంకొల్లు (చినగంజాం): ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగి రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్న చిల్లచెట్లను దాతలు బుధవారం తొలగించారు. హనుమోజీ పాలెంలో ఆర్ అండ్‌బీ రోడ్డుకు రెండు పక్కల చిల్లచెట్ల విపరీతంగా పెరిగి పోయాయి. వాహన దారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఇది గమనించిన గ్రామ పెద్దలు నల్లమోతు వేణుబాబు, దేవభక్తుని దుర్గా ప్రసాద్ సహకారంతో తమ సొంత నిధులు వెచ్చించి జేసీబీ తెప్పించి బుధవారం చిల్లచెట్లను తొలగించి శుభ్రం చేయించారు.



చిల్లచెట్లను తొలగిస్తున్న గ్రామ పెద్దలు

ప్రజలే వైఎస్సార్ సీపీ బలం

అద్దంకి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని వారే మా బలమని వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. బుధవారం స్థానిక కూకట్లకన్వెన్షన్‌లో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. జేఎఎస్ పట్టణ అధ్యక్షుడు పూనూరి కిషోర్ అధ్యక్షత వహించారు. కృష్ణచైతన్య మాట్లాడుతూ ఎన్నో సంక్షేమ పథకాలు వివరించేందుకు నవంబర్ 1 నుంచి 40 రోజుల పాటు ప్రతి గ్రామంలో కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లటం, ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై వారితో మాట్లాడాలన్నారు. నియోజకవర్గ, మండల స్థాయిలో వివిధ హోదాలోని నాయకులు గ్రామాలకు వెళ్లి ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలతో మాట్లాడాలన్నారు. వలంటీర్లు, సచివాలయ, కన్వీనర్లు, గృహసారథులు గడపగడపలో జగనన్న నెరవేర్చిన హామీలను తెలియజేయాలన్నారు. జ్యోతి హనుమంతరావు, గుజ్జుల జగన్ మోహన్‌రెడ్డి, దేసుపద్మేష్, అనంతలక్ష్మి, కాకాని రాధాకృష్ణమూర్తి, ఎస్. కొండలు, సోని, పూనూరి నరేంద్ర,ఆదిరెడ్డి, సందిరెడ్డి రమేష్, అవిశెన ప్రభాకరరెడ్డి, మణికేశ్వరం శ్రీనివాసరెడ్డి, గూడా శ్రీనివాసరెడ్డి, ఇస్తర్ల వెంకటరావు, బాజీ, ఆదిరెడ్డి, మాకినేని శ్రీనివాసరావు, కొల్లా భువనేశ్వరి పాల్గొన్నారు.



వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కృష్ణచైతన్య

సమసమాజ స్థాపనే జగనన్న ఆశయం

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమసమాజ స్థాపనే ధ్యేయంగా అహర్నిశలు పనిచేస్తున్నారని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ అద్దంకి వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఉప్పుమాగులూరు 2 సచివాలయం పరిధిలోని సోమవరప్పాడులో సమస్యలు తెలుసుకున్నారు. చింతల పేరయ్య, కల్లి అంజనీ ప్రసాదరెడ్డి, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, దేవినేని కృష్ణబాబు, కొండవర్తి సాంబయ్య, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

చినగంజాం: ఖాతాదారులు బ్యాంకుల ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకొని వాటిని సకాలంలో చెల్లించి బ్యాంకు మనుగడకు సహకరించాలని చినగంజాం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ దేవరకొండ పోతురాజు అన్నారు. బుధవారం మండలంలోని ముస్నం వారిపాలెం పంచాయతీ బేతాళవారిపాలెంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులు, గ్రామస్తులకు కళాజాత, అవగాహన సదస్సు నిర్వహించారు. కళాజాత కళాకారులు, బ్యాంకు మేనేజర్ పోతురాజులు డిజిటల్ బ్యాంకింగ్ సౌకర్యాలు గురించి, ఇన్సూరెన్స్ పథకాల గురించి ఖాతాదారులకు వివరించారు. బ్యాంకు ద్వారా అందించే సేవలు ప్రతి ఖాతాదారుడికి అర్థమయ్యేలా కళాజాత కళాకారులు కార్యక్రమాన్ని నిర్వహించారు. జానిబేగం, జయరావు, మురళి మోహన్‌సింగ్, అనిల్, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.



ఖాతాదారులకు బ్యాంకు సేవలను వివరిస్తున్న మేనేజర్, సిబ్బంది

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



లబ్ధిదారులకు కరపత్రం అందిస్తున్న కరణం వెంకటేష్ బాబు

వేటపాలెం: రాష్ట్రంలో పేదల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. వేటపాలెం మండలం పరిధిలోని పందిళ్లపల్లి పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. నాలుగున్నరేళ్లలో ఆయా కుటుంబాలకు ప్రభుత్వ అందించిన లబ్ధిని వివరించారు. స్థానికుతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, కావూరి రమణా రెడ్డి, బొడ్డు సుబ్బారావు, రొండా భరత్ రెడ్డి, ఆవుల అశోక్, సాదు రాఘవ, పృధ్వీ చంద్రమోహన్, చెరుకూరి బల్నాయుడు,పి. హనుమంతు రెడ్డి, జి. మల్లయ్య, సజ్జా చంద్ర శేఖర్, లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, కట్టా జార్జి శ్యామేలు, కర్ణ లక్ష్మారావు, పిన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, డి. హనుమంతరావు, అందే కృష్ణ, కంచి సాంబిరెడ్డి, యారాజు శ్యామ్, నంగు రామి రెడ్డి, మద్దులూరి సీతామహాలక్ష్మి, వేటగిరి సంజీవరావు,షేక్ కజ్జి, కృష్ణ, పులి హరికృష్ణ పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పంపిణీకి చర్యలు తీసుకోండి

చినగంజాం: మండలంలోని మున్నంవారిపాలెం పంచాయతీలో మూడు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీ సక్రమంగా జరగటం లేదని దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ బేతాళ మునిరత్నం, వైఎస్సార్ సీపీ నేత ఎస్. జయసింహా రెడ్డి బుధవారం డీటీ సుబ్బారావుకు వినతి పత్రం సమర్పించారు. షాపు నెంబర్ 21పై 6 ఏ కేసు నమోదైందన్నారు.

శింగరకొండ దర్శిని

అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయనం భాద్రపద మాసం మఘ నక్షత్రం ద్వాదశి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం, మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. స్వామి ఉత్సవ మూర్తులకు పల్లకీ సేవ చేస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.



ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్టు